జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం | 10 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 8

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజాజ్యోతి)*

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా స త్పతి సూచించారు. (స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం – 2025లో భాగంగా కరీంనగర్ జిల్లావ్యాప్తంగా శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు

మిగతా 2 లో...





## దళితుల ధర్నాతో...

# దద్దరిల్లిన హుజూరాబాద్


- వేల మంది దళితులతో ధర్నాకు కదిలిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- ధర్నాని అడ్డుకొని ఎమ్మెల్యే, దళితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

*హుజూరాబాద్, నవంబర్ 9, ప్రజా జ్యోతి:*

దళిత బంధు రెండో విడత వెంటనే విడుదల చేయాలంటూ, రెండో విడత రాని బాధితులు శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే ఇంటి వద్ద ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు పెట్టకముందే కొంతమంది దళితులు కౌశిక్ రెడ్డిని మీరు మా వెంట చౌరస్తాకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ధర్నా చేసి దరఖాస్తు స్వీకరణ చేస్తే బాగుంటుందని పేర్కొనడంతో దళితులతో కలిసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. ఇంట్లోంచి బయటకు వస్తున్న కౌశిక్ రెడ్డిని పోలీసులు నిలువరించాలని చూసిన ఎంతకు వినకుండా వేల మందిని వెంట వేసుకొని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్నాడు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం డప్పు కొడుతూ ధర్నాకు దిగారు. పోలీసులు ఎంత వారించినా దళితులు సైతం పోలీసులతో వాగ్వాదానికి దిగి తమకు రెండో విడత దళిత బంద్ వెంటనే అందించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ధర్నాకు దిగిన కౌశిక్ రెడ్డికి పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వానం జరిగింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా

మిగతా 2 లో...

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్


ప్రజాజ్యోతి

09 Nov 2024 - Page 1

ముదురుతున్న దళిత బంధు

రాజ"కీ"యం

- దళితులకు న్యాయం జరిగేనా..!!
- దరఖాస్తులు ఇవ్వాలని ఒకరు
- అధైర్య పడొద్దు ఆదుకుంటాం అని మరొకరు
- ఇచ్చేది ఎవరు.. ఆపేదెవరు.. ?

హుజురాబాద్, నవంబర్ 8, ప్రజాజ్యోతి:

దళిత బంధు రెండో విడత నిధుల విషయంలో మీదే తప్పంటూ ఒకరు... మీదే

- ఆందోళనకు దిగిన ఎమ్మెల్యే, దళితులు
- దళిత బంధుపై స్పష్టత ఇవ్వాలంటూ నినాదాలు
- తోపులాటలో ఎమ్మెల్యేతో పాటు పలువురికి గాయాలు
- సుమారు రెండు గంటల పాటు హై డ్రామా

*హుజురాబాద్, నవంబర్ 9, ప్రజా జ్యోతి:*

దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయాలంటూ హుజురాబాద్ ఎమ్మెల్యేతో పాటు సుమారు వెయ్యి మంది దళితులు రోడ్ ఎక్కారు. శనివారం ప్రజా జ్యోతి దినపత్రికలో "ముదిరిన దళిత బంధు రాజ"కీ"యం" అనే శీర్షిక వార్త కథనం ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన హుజురాబాద్ ఎమ్మెల్యే, దళితులు పెద్ద ఎత్తున అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఆందోళనలో పోలీసులకు, ఆందోళనకారులకు జరిగిన తోపులాటలో హుజురాబాద్ ఎమ్మెల్యే తో పాటు పలువురికి గాయాలు కాగా వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. దళిత బంధు నిధుల విడుదల విషయంపై స్పష్టత వచ్చేవరకు దళితులు ధర్నాను విరమించేది లేదని భిస్మించు

మిగతా 2 లో...


## ప్రతి కుటుంబం వివరాలను పక్కాగా సేకరించాలి

నాణ్యమైన ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



2 లో...






- క్షేత్రస్థాయిలో కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలి
- తెలంగాణ సర్వే ప్రక్రియను దేశం గమనిస్తోంది
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను

# పకడ్బందీగా నిర్వహించాలి

*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజాజ్యోతి)*

జిల్లాలో హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేపై సీ.ఎస్. శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో

మిగతా 2 లో...

# ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని పలు పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. జిల్లాకేంద్రంలోని ముకరంపురలో వాణినికేతన్ పాఠశాలలో, కొత్తపల్లి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, రామడుగు మండలం వెదిర ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్లను తొలగించడంతోపాటు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మార్చిన ఓటర్లు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వన్ పర్సన్–వన్ ఓటు విధానం పాటించాలన్నారు. డబుల్ ఓట్లను తొలగించాలని సిబ్బందికి సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని. అర్హులు ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ –6, ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం – 7, సవరణలకు ఫారం – 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు. ఆన్ లైన్ ఓటర్స్. ఈసీఐ. జీవోవి. ఇన్ వెబ్ సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వారి వెంట అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, తహసీల్దార్ రాజేశ్, తదితరులు ఉన్నారు.

# ప్రతి కుటుంబం వివరాలను పక్కాగా సేకరించాలి

**నాణ్యమైన ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



*సుల్తానాబాద్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి)*

ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం, పి. ఏ .సి.ఎస్ . ధాన్యం కొనుగోలు , భూపతిపూర్ గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం, కాట్నపల్లి గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం, పి. ఏ .సి.ఎస్ కేంద్రం , ఇంటింటి సర్వే, పెద్దపల్లి పట్టణం ధర్మారం రోడ్డులోనీ 18 వ వార్డ్ లో ఇంటింటి సర్వే, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు 15 కుటుంబాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్దపల్లిలోని మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ ల్యాబ్, ఓపి విభాగాన్ని తనిఖీ చేశారు. ల్యాబ్ రిపోర్ట్ లు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆస్పత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సుల్తానాబాద్ ఏపీఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ధర్నాతో దద్దరిల్లిన హుజురాబాద్

(మొదటి పేజీ తరువాయి...)

కౌశిక్ రెడ్డి వినకుండా ధర్నాకు దిగారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినా దళితులంతా అడ్డుగా నిలుచున్నారు. కొంతమంది పోలీసులు తీసుకువచ్చిన వాహనాలకు అడ్డం పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అనంతరం కోపంతో రగిలిపోయిన దళితులంతా కలిసి ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చౌరస్తాలో బైటాయించారు. కౌశిక్ రెడ్డి వెంటనే విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళితులంతా కలిసి మా కోసం కొట్లాడే నాయకున్ని ఎలా అరెస్టు చేస్తారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సుమారు రెండు గంటల పాటు పోలీసులు ఆందోళనకారులను నిలువరించేందుకు ప్రయత్నించిన వినకుండా ధర్నాకు దిగారు. ఒకవైపు పోలీసులు ధర్నా విరమింపచేస్తుంటే మరో వైపు మరికొంతమంది వచ్చి ధర్నాకు కూర్చున్నారు. ధర్నాకు దిగిన దళితులు ఎంతకు వినకపోవడంతో కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు హుజురాబాద్ జమ్మికుంట సిఐలు తిరుమల్ గౌడ్, వరగంటి రవి ధర్నాను విరివింపజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, మొలుగు సృజన, పూర్ణచందర్, మారెపల్లి సుశీల తోపాటు దళిత సంఘాల నాయకులు దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### - ఎమ్మెల్యేకు అస్వస్థత....

దళిత బంధు రెండో విడత విడుదల చేయాలంటూ ధర్నాకు దిగిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే అస్వస్థతకు గురయ్యారు. తోపులాటలో అస్వస్థతకు గురైన ఎమ్మెల్యేను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు.



### - కేసులు పెట్టిన, ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటా

**– హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

దళిత బంధు రెండో విడత విడుదల సందర్భంగా అస్వస్థతకు గురి అయిన అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తనపై ఎన్ని కేసులు పెట్టిన చివరకు తన ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటానని ఆయన అన్నారు. దళిత బంధు రెండో విడత విడుదల చేసే వరకు ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దళిత కుటుంబాలకు ఒక్క కుటుంబానికి 12 లక్షలు ఇస్తానని చెప్పారని, వెంటనే ప్రతి దళితునికి 12 లక్షలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్ ని యోజకవర్గం లోని రెండో విడత దళిత బంధు బాధితులందరికీ కెసిఆర్ వారి అకౌంట్లో వేసిన పదిలక్షలను ఫ్రిజింగ్ ఎత్తివేసి వారికి ఇవ్వాలని అన్నారు. దళిత బందు ఇవ్వకుంటే ఇంతకంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

### - పలువురికి గాయాలు, అస్వస్థత

దళిత బందు రెండో విడత ధర్నాలో భాగంగా పోలీసులకు దళితులకు మధ్య జరిగిన తోపులాటలో కొంత మంది దళితులతో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు అస్వస్థతకు గురయ్యారు. రాకేష్ అనే దళితు యువకుడు పూర్తి అస్వస్థతకు గురి కావడంతో పాటు హర్షద్, నాని, రక్షిత్ లక్ష్మి లకు గాయాలయ్యాయి.

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి...)

కూర్చోవడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని ధర్నాను విరమింప చేశారు. ఈ సందర్భంగా దళితులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఖాతాల్లో ఉన్న డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖజానా నుండి కొత్తగా మేము డబ్బులు అడగడం లేదని మా ఖాతాలో ఉన్న డబ్బులనే తమకు ఇవ్వాలని వారు కోరారు. గత పది నెలలుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల చుట్టూ తిరిగిన మా గోడు పట్టించుకునే నాధుడు లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**– ఎమ్మెల్యేతో పాటు పలువురికి గాయాలు**

దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి దళితులు ఆందోళన నిర్వహించారు. ధర్నాను విరమింపజేసే సమయంలో పోలీసులకు, ఆందోళనకారులకు జరిగిన తోపులాటలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ తో పాటు దళితులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు గాయాలు అయ్యాయి. వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సందర్శించి సర్వేను పరిశీలించాలన్నారు. సర్వే పై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సర్వే మనదేశంలో జరిగే అతి పెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని, నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. రాష్ట్రంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో సర్వే గురించి తెలిపే హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిల లోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.

### షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

షెడ్యూల్ ప్రకారం నిర్దిష్ట వ్యవధిలోగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎంతో వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సర్వేపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్ లోనీ అంశాలలో ప్రకారం ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, ఫారంలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో, నిష్పక్షపాతంగా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు.

సర్వే గురించి గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఎలాంటి అపోహాలు లేకుండా ప్రజలు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని సూచించారు.

సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఎం.పి.డి.ఓ., తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతిరోజూ సర్వేపై నివేదిక సమర్పించాలని, సర్వే పూర్తయిన ఫారాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు.

ఇందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ పూర్తి అయిన సర్వే ఫారాలను జాగ్రత్తగా భద్రపరచాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి, డిఆర్డిఓ శ్రీధర్, ముఖ్య ప్రణాళిక అధికారి కొమురయ్య, డిఆర్ఓ వెంకటేశ్వర్లు , జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా యూత్ కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం





### వడ్ల కొనుగోలు కేంద్రాల పరిశీలిన

### సన్నాలకు 500 ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ దే

### ధర్మారం సొసైటీకి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు.

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**జమ్మికుంట,నవంబర్9, ప్రజాజ్యోతి:**

సన్నవడ్లు పండించిన ప్రతి ఒక్క రైతుకు మద్దతు ధరతో పాటు బోనస్ 500ఇచ్చే బాధ్యతకాంగ్రెస్ప్రభుత్వానిదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం,రామన్నపల్లిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడున్న రైతులతో ధాన్యం కొనుగోలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల విషయంలో చిత్తశుద్ధిగా ఉందని రైతు పండించిన పంట చివరిగింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసానిచ్చారు.ఇప్పటికే వ్యవసాయశాఖ అధికారులతో,మిలర్లతో మాట్లాడామని ధాన్యం దింపుకునే సమయంలో మిల్లర్లు ఎలాంటి ఇబ్బంది పెట్టకూడదని ఆదేశాలు ఇచ్చామని అన్నారు.రైతులు తీసుకువచ్చే వడ్లని ఆరబెట్టుకుని తీసుకురావాలని తేమశాతం 17 లోపు ఉన్నట్లయితేనే కొనుగోలు చేయడం జరుగుతుందని ఏ గ్రేడ్ రకం క్వింటాల్ 2320 రూపాయలు, సాధారణ రకం 2300 చొప్పున కొనుగోలు చేస్తామని తెలిపారు.. రైతులు పట్టా పాస్ పుస్తకం, బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లు, అందించాలని తెలిపారు...ధర్మారంలో గల సొసైటీ నూతన భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వే షెడ్యూల్ పై ముందస్తు ప్రచారం చేయాలి

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




**పెద్దపల్లి / సుల్తానాబాద్ నవంబర్ 9(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభోత్సవం సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహణకు హౌస్ లిస్టింగ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు విజయవంతంగా పూర్తి చేసినందుకు అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో వచ్చిన ఇండ్ల సంఖ్య ఆధారంగా ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్, 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్ లను నియమించుకొని సర్వే చేపడుతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. 15 రోజుల పాటు నిరాటంకంగా సర్వే చేయాలని, ఒక కుటుంబాన్ని కూడా వదలకుండా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే షెడ్యూల్ సంబంధించి ముందస్తుగా గ్రామాలలో వార్డులలో సమాచారం అందించాలని, ఏ సమయంలో సర్వే బృందాలు ఇండ్లకు వస్తాయో విస్తృతంగా ప్రచారం చేయాలని, సర్వే సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి వద్ద అందుబాటులో ఉండే విధంగా ముందస్తు సమాచారం అందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే సమయంలో ఇంటి వద్ద కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు వివరాలు రేషన్ కార్డ్ పట్టా పాస్ పుస్తకాల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం ప్రజలను కోరారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల ఆర్థిక సామాజిక స్థితిగతులను తెలుసుకొని వారిని వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు సరైన పథకాల రూపకల్పన కోసం సమాచార సేకరణకు మాత్రమే ఈ సర్వే నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే నిర్వహణ సమయంలో ప్రజలు ఎక్కడైనా ఎందుకు సమాచారం సేకరిస్తున్నారని అడిగితే అధికారులు వివరించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలకు కోత విధించడం ఉండదని తెలియజేయాలని, ప్రజల అపోహలను దూరం చేసి సంపూర్ణ వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హౌస్ లిస్టింగ్ పూర్తయినందున నేటి నుంచి ఇంటింటికి తిరుగుతూ సర్వే ప్రక్రియ




ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ చేసిన సర్వేలో కనీసం 10 శాతం మేర ఇండ్లను సూపర్ వైజర్ క్రాస్ చెక్ చేసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే వివరాలను ప్రతి రోజు ఎన్యుమరేటర్ల మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద అప్పగించాలని తెలిపారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ,ఎప్పటికప్పుడు ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య ,సురేష్ , జిల్లా పరిషత్ సీఈఓ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాశ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలో వివేకానంద పాఠశాల విద్యార్థులు



**సుల్తానాబాద్, నవంబర్ 9(ప్రజా జ్యోతి)**

విద్యార్థులు క్షేత్ర పర్యటన వల్ల మానసిక ఉల్లాసంగా ఉంటారని పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ సుజాత అన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని వివేకానంద పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ సుజాత ఆధ్వర్యంలో. ఒక్కరోజు విహారయాత్రకు వరంగల్ లోని రామప్ప భద్రకాళి టెంపుల్ వేయి స్తంభాల గుడి వివిధ పర్యాటక కేంద్రాలను సందర్శించి దాని యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు నేరుగా వివరించడం జరిగిందని దీనివలన స్వయంగా విద్యార్థులు చూసి నేర్చుకునే అవకాశం ఉంటుందని దానితో పాటు మానసిక ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ



**కొడిమ్యాల,నవంబర్ 09, (ప్రజాజ్యోతి ):**

మండలంలోని కొనాపూర్ గ్రామంలో శనివారం గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు,10 మందికి వెయ్యి రూపాయలు పెన్షన్ అందజేశారు.కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ప్రాజెక్టు డైరెక్టర్ జోగు పౌల్,మండల కో ఆర్డినేటర్ దీకొండ కళ్యాణ్ వర్మ,కవిత,కార్తిక్,సుమలత,గంగాధర్,వంశీకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..



**ముత్తారం నవంబర్, 09 (ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలో అడవి శ్రీరాంపూర్ గ్రామాలలో పి ఎస్ సి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్ అల్లాడి యాదగిరిరావు డైరెక్టర్లు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ అల్లాడి యాదగిరిరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. A'గ్రేడు 2320/–కామన్ రకము 2300/– ధరకు అన్నారు కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జెడ్పిటిసి చొప్పరి సదానందం ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, తాటిపాముల వకులారాణి శంకర్, పి.ఎస్సీ ఉపాధ్యక్షుడు ఎలువాక కొమురయ్య, డైరెక్టర్లు రాంపల్లి గోపాలరావు అల్లం నిర్మల పాపయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని బుచ్చం రావు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినీత్ సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ కోల విజయ్ రైతులు తదితరులు పాల్గొన్నారు..

## నవోదయలో పరిమిత సీట్లకు దరఖాస్తుల గడువు పెంపు

**చొప్పదండి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి నవోదయ విద్యాలయంలో పరిమిత సీట్లకు ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువు పెంచినట్లు ప్రిన్సిపల్ పి.మంగతాయారు తెలిపారు. 9, 11 తరగతుల్లో పరిమిత ఖాళీలకు ఈనెల 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు 2025-2026 విద్యా సంవత్సరంకోసం వెబ్సైట్ ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8 ,10 తరగతిలో చదువుతున్న విద్యార్థులు అర్హులు అని తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**జమ్మికుంట నవంబర్ 9,ప్రజాజ్యోతి :**

జనవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ సౌజన్యంతో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లిలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లక్ష్మీ నరసింహ హాస్పిటల్ స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ నిక్కత్,డాక్టర్ తేజస్విని 160 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా జనవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన డాక్టర్ నిక్కత్, డాక్టర్ తేజస్వినిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.నీటిని మురికి గుంటల్లో నిలువ ఉంచరాదని ప్లాస్టిక్ పైపు ముక్కలను చెత్తాచెదారాన్ని ప్లాస్టిక్ బాటిల్లను మురికి కాలువల్లో వేయరాదని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్, పి ఆర్ ఓ సుభాష్, రాజేష్, సిస్టర్లు ప్రసన్న, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పై డ్రామాలు ఆడుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

### ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు కొలుగూరి సూర్య కిరణ్



**హుజూరాబాద్, నవంబర్ 9, ప్రజా జ్యోతి:**

దళిత బంధు పేరిట హుజూరాబాద్ లో అధికార ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేయడం సిగ్గుచేటని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు కొలుగూరి సూర్య కిరణ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద గత ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన అకౌంట్ తీసి పది లక్షల రూపాయలు అకౌంట్లలో వేసి మొదటి విడత కింద ఐదు లక్షలు మంజూరు చేసి రెండవ విడత మంజూరు చేయకుండా ఆపి అకౌంట్లను ఫ్రీజింగ్ చేసి టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తేనే రెండవ విడత దళిత బంధు నిధులు మంజూరు అవుతాయని ఓట్లు దండుకొని కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాడని ఆరోపించారు. ఈ విషయంపై దళిత సంఘాలు, దళిత బంధు సాధన సమితి ధర్నాలు, రాస్తారోకోలు కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం సందర్భాలు సైతం ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దళిత సెంటిమెంట్ తో దళితులను పావులుగా చేసుకుని రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్ర చేస్తున్నాడని ఆయన మండిపడ్డారు. అధికార, ప్రతిపక్ష నాయకులు రాజకీయాలను పక్కన పెట్టి దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీ ప్రాణత్యాగం వద్దు పదవి త్యాగం కావాలి

### ఎమ్మెల్యే కపట ప్రేమతో బలైన దళితులు..విరిగిన లాఠీలు

### తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**జమ్మికుంట,నవంబర్9,ప్రజాజ్యోతి :**

హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులకు రెండో విడత దళిత బంధు నిధుల కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కపట ప్రేమతో ధర్నాలు చేస్తున్నారని ప్రాణ త్యాగం చేస్తానని మభ్యపెట్టే మాటలు కాదు పదవి త్యాగం చేసి దళితులకు అండగా నిలవాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు..జమ్మికుంట మండల కేంద్రలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్, పుల్యాల నరేష్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో దళితబంధు రెండో విడుత నిధులు వస్తే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా తను గెలువని అనుకోని రెండో విడుత నిధులను ఆపివేసి గెలిచిన తరువాత ఇవ్వాలని పథకం ప్రకారం అపరని ఆరోపించారు..ఎమ్మెల్యే గెలిచాక ప్రభుత్వం రకపోయే సారికి చేసేది ఏమిలేక హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు ఇవ్వాలని ప్రజలను తప్పు త్రోవ పట్టించే విధంగా హుజురాబాద్ లో రణరంగం కావాలని రెచ్చగోట్టె మాటలను మాట్లాడారని అన్నారు.. దళిత బంధు నిధులు ఎవరికి రాలేదో ఒక ఫోన్ కాల్తో ఇ.డి, కలెక్టర్ ద్వారా ఒక రిపోర్టు తీసుకొని వెళ్ళి ప్రజల తరుపున మాట్లాడాలని, ఆది కాకుండా ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తు వారిపై కేసులు, లాఠీచార్చి అయ్యేలా వ్యవరిస్తూ హుజురాబాద్ నియోజకవర్గంలో భయంకవాతావరణాన్ని సృష్టించరాని అన్నారు...హుజురాబాద్ నియోజకవర్గం లోని దళితులకు దళిత బంధు నిధులు సకాలంలో రావాలంటే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసి దళితులకు అండగా నిలవాలని అన్నారు.. గత ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్ రాజీనామా చేయడం వల్ల దళితబంధు వచ్చిందని మళ్ళీ కౌశిక్ రెడ్డి చేస్తే అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు... ఈ కార్యక్రమములో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పులాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, మండలం నాయకులు రాచపల్లి రాజశేఖర్, శనిగరపు తరుణ్, రాచపల్లి వంశీ, రాజు, నవీన్, గణేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

### ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టండి సర్వేకు సహకరించండి

### క్షేత్రస్థాయిలో సిబ్బంది వెంట స్థానిక నాయకులు ఉండి అనుమానాలను నివృత్తి చేయండి

### 51వ డివిజన్లో ఇంటింటి సర్వే తీరును పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజాజ్యోతి )**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శమని,ఈ సర్వే వల్ల ప్రజల యొక్క స్థితి గతులతో పాటు దామాషా ప్రకారం అన్ని రకాలుగా లబ్ది చేకూరే అవకాశం ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని 51వ డివిజన్ లో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేపై ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని,వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు.సూపర్ వైజర్లకు ఎన్యూమరేటర్లకు స్థానిక నాయకులు అందుబాటులో ఉండి ప్రతి పక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ సర్వేపై ప్రజలకు ఎలాంటి అపోహలు లేకుండా చూడాలని సూచించారు.సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలన్నారు.సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని,ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి రాజకీయ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. సర్వేపై కొందరు చేసే దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు దన్న సింగ్,ఎండి తాజ్,కుర్ర పోచయ్య,నిహాల్ అహ్మద్,కొట్టె ప్రభాకర్,కాంపెల్లి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలి


### రాష్ట్రంలో గందరగోళంగా ఉన్న విద్యావ్యవస్థను పట్టించుకోని రేవంత్ రెడ్డి

### ముఖ్యమంత్రి వద్ద విద్యాశాఖ ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదు!

### ఏఐఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజాజ్యోతి )**

శనివారం నాడు ఏఐఎఫ్ డి స్ కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం కరీంనగర్ పట్టణంలోనీ వాగేశ్వరి డిగ్రీ కళాశాల ఆవరణలో ఏఐఫ్ డి ఎస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారయ్యిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో,వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగిందన్నారు. విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారు. ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నాడు. కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ఉన్నారు. సాక్ష్యాత్తు విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారు. కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారు. అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగింది. విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని, సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్ని సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ యొక్క ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. కావున రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని తెలియజేయడం జరిగింది. లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామనని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐఎఫ్డిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, జిల్లా నాయకులు అభిరామ్, మహేష్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే, దళితులపై దాడి అమానుషం

– మరో ఉద్యమం మొదలు కాకముందే రెండో విడత దళిత బంధు విడుదల చేయాలి

– దళితులపై దాడి జరగడం తెలంగాణలో మొదటిది

– మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**హుజురాబాద్, నవంబర్ 9, ప్రజా జ్యోతి :**

హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో పాటు దళితులపై పోలీసుల దాడి అమానుషమని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శనివారం దళిత బంధు రెండో విడత దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం సందర్భంగా జరిగిన సంఘటనలో అస్వస్థత గురైన ఎమ్మెల్యేను పరామర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం దళిత బందు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకువచ్చి హుజరాబాద్ నియోజకవర్గం లోని దళిత కుటుంబాలకు దళిత బంధు అందించారని అన్నారు. సుమారు 5000 మంది దళిత కుటుంబాలకు రెండో విడత దళితమందు రాలేదని వెంటనేదళితబంధు ఇవ్వకుంటేమరో ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. దళితులపై దాడి తెలంగాణలో జరగడం ఇదే మొదటిసారి అని అన్నారు. సూటు బూటు వేసుకొని తిరగాల్సిన దళితులను బూటు కాలుతో తంతారా అంటూ పోలీసులపై తన అసహనాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా దళితులపై జరిగిన దాడిని నిరసిస్తూ దళితులంతా తమ నిరసనను ప్రభుత్వానికి తెలపాలన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు, ప్రజా ప్రతినిధిని పట్టుకొని సంఘవిద్రోహిలా పోలీసులు వ్యవహరించడం సరైనది కాదన్నారు. తెలంగాణలోని దళితులందరికీ దళిత బంధు ఇచ్చేవరకు ఊరుకునేదేలేదని ఆయన హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన దళితులతో పాటు బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్యేకోసంరెడ్డిఅనారోగ్యంసరిగా లేదని వెంటనే కరీంనగర్ లోని అపోల రీచ్ తీసుకెళ్తున్నామన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు డాక్టర్ ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ముఖ రమేష్, కోండ్ర నరేష్, మొలుగు సృజన పూర్ణచందర్ పాల్గొన్నారు.

# ఆస్కార్ స్థాయి నటన @ కౌశిక్ రెడ్డి

– దళిత బంధు రెండవ విడత ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

– రాజకీయ పబ్బం గడుపుకోవడానికే కౌశిక్ డ్రామాలు

– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

**హుజురాబాద్, నవంబర్ 9, ప్రజా జ్యోతి :**

తన రాజకీయ స్వలాభం కోసం దళితులను అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి డ్రామాలు చేస్తున్నాడని,ఎమ్మెల్యేగా అతను శనివారం ప్రవర్తించిన తీరు రాజకీయాల్లో దిగజారుడుతనానికి నిదర్శనమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం మండలంలోని సింగపూర్ గ్రామం లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... దరఖాస్తు స్వీకరణతో పేరుతో పక్కా పథకం ప్రకారం డ్రామా ఆడాడని, రెండవ విడత దళిత బంధు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. దళిత బంధు రావడానికి ప్రభుత్వ పెద్దలతో ఇప్పటికే అనేకమార్లు సంప్రదింపులు చేశామని, దళితుల జోలికి వస్తే ఊరుకోమని తీవ్రంగా హెచ్చరించారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నడుపుతున్న డ్రామా కంపెనీలో కౌశిక్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని, రెండేళ్ల పాటు ఎమ్మెల్సీ, విప్ గా అధికారంలో ఉండి దళిత బంధు ఎందుకు ఇవ్వలేదని ఆయన



ప్రశ్నించారు. ఎమ్మెల్యే పదవిలో ఉన్న వ్యక్తి పోలీస్ అధికారుల పట్ల వ్యవహరించిన తీరు బాధాకరమని, ఇలాంటి చిల్లర వేషాలు వేసి హుజురాబాద్ ప్రజల గౌరవాన్ని తగ్గిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, టిపిసిసి ఎస్సీ సెల్ అట్రాసిటీ రాష్ట్ర ఇంఛార్జి తిప్పారపు సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొలుగూరి కిరణ్, సందమల్ల బాబు, మండల మహిళా అధ్యక్షురాలు లంకదాసు లావణ్య, పూదరి రేణుక, పర్లపల్లి నాగరాజు, సుంకరి రమేష్, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కుక్కల స్వైరవిహారం..

★ వీధి కుక్కల బెడదతో ప్రజల బెంబేలు..

★ కోతులు,కుక్కల దాడులతో బయటికి వెళ్లాలంటే జంకుతున్న జనం..

**చిగురుమామిడి నవంబర్ 09(ప్రజాజ్యోతి )**

మండలంలోని పలు గ్రామాల్లో కుక్కలు ఓ పక్క అయితే కోతులు మరోపక్క బెంబేలెత్తిస్తున్నాయి.కుక్కలు, కోతుల పుణ్యమాని ప్రతినిత్యం ఒకరిద్దరు గామపడుతు ఆస్పత్రిలో చేరుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు.నెలల తరబడి సమస్య వెంటాడుతున్నప్పటికీ పట్టించుకొనేనాథుడేకరువయ్యారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులతో పాటు వీధుల్లోను గుంపులు గుంపులుగా సంచరిస్తూ చిన్నారులు, వృద్ధులు అని తేడా లేకుండా దాడులు చేస్తున్నాయి.రేయింబవళ్లు రోడ్ల వెంట సంచరిస్తుండడంతో పనులపై బయటకు వెళ్లాలన్నా,తిరిగి నివాసాలకు చేరుకోవాలన్నా ప్రజలు భయాందోళనలతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పరుగులు తీస్తున్నారు.వాటి కాటుకు గురైన బాధితులు రోజుల తరబడి వైద్యశాలలకు పరుగులు తీసి జేబులు ఖాళీ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.పరుగులు తీసే శక్తి లేని చిన్నారులు, వృద్ధులు అధికంగా వాటి బారిన పడుతున్నారు.ఈ నేపథ్యంలో ఆటపాటల్లో మునిగిన చిన్నారులు ఎక్కడ కుక్కల బారిన పడతారోననే భయాందోళనలతో తల్లిదండ్రులు బెంబేలెత్తిపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి పల్లెల్లో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాల్సిన అవసరం ఎంతైనాఉందంటున్నారు మండల ప్రజలు.గ్రామాల్లో చికెన్,మటన్ సెంటర్లు,హోటల్ సంఖ్య పెరిగి పుష్కలంగా ఆహారం దొరుకుతుండడంతో వీధి కుక్కల సంఖ్య కూడా ఇటీవల విపరీతంగా పెరిగింది.దాదాపు గొర్రెల మందల్ల అవి గ్రామాల్లోని పలు వార్డులో తిరుగుతూ భయంకరంగా కనిపిస్తున్నాయి. అధికారులు చర్యలు తీసుకొని కుక్కలను,కోతులను చోటికి తరలించాలని ప్రజలు వేడుకుంటున్నారు.



## కాలుష్య నివారణకు చెట్లు నాటాలి




**చొప్పదండి, నవంబర్ 9 ( ప్రజా జ్యోతి ):**

నెహ్రూ యువ కేంద్రం,నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చొప్పదండి లో మొక్కలు నాటారు. నవతరం యూత్ అధ్యక్షుడు జాగిరి సాయి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడం కోసం బాధ్యతగా చెట్లు నాటి వాటిని సంరక్షించాలని ,అప్పుడే మంచి వాతావరణం (కాలుష్యం లేనటువంటి) ఏర్పడానికి దోహదపడుతుందని అన్నారు.మొక్కలు నాటడంతో మనిషిజీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా అనూష్, తాడూరి శివకృష్ణ,కొత్త అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ విద్యార్థులు అండర్ 17 ఖో ఖో విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపిక

– పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్



**కోరుట్ల నవంబర్ 09 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఖో ఖో విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ తెలియజేశారు అక్టోబర్ 6న సుల్తానాబాద్ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 17 బాలుర కోకో విభాగంలో పోటీపడి విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం పదవ తరగతి చదువుతున్న గుండేటి ధనుష్ మరియు తొమ్మిదవ తరగతి చదువుతున్న గంద్ర నరహరి లను ప్రబంధకారిని సభ్యులు ఘనంగా సన్మానించారు రాష్ట్రస్థాయిలో కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున విజయం సాధించాలని ప్రత్యేక దీవెనలు అందిస్తూ శిశుమందిర్ విద్యార్థిని విద్యార్థులకు ఉద్దేశించి ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించడం పట్ల ఉద్యోగ అవకాశాలు కూడా భవిష్యత్తులో మెరుగుపరుచుకోవచ్చని ప్రబంధకారిని కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, మరియు కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు గోపూ వెంకటేష్, తెలియజేయడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జువ్వాడి సోదరులు



**కోరుట్ల నవంబర్ 09 ప్రజాజ్యోతి** మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క అకాల మృతి పట్ల కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు నిన్న బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధికి చికిత్స పొందుతూ శ్రీమతి జ్యోతక్క మరణించగా విషయం తెలుసుకున్న జువ్వాడి సోదరులు ఆమె కుమారులు కొమిరెడ్డి కరం కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లతో టెలిఫోన్ లో తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు కొమిరెడ్డి జ్యోతక్క 1998లో పూర్వ మెట్టుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలుగా ఉప ఎన్నికలలో గెలుపొందారని ఆ ఎన్నిక సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలోని కథలాపూర్ మండల ఎన్నికల ఇన్చార్జిగా దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావుకు బాధ్యతలు అప్పగించారని ఆ విధంగా అప్పటినుండి జ్యోతక్క తో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయని జువ్వాడి సోదరులు నర్సింగరావు, కృష్ణారావులు పేర్కొన్నారు కొమిరెడ్డి జ్యోతక్క గొప్ప ప్రజా సేవకురాలని అన్నారు.

## కొమిరెడ్డి జ్యోతక్క పార్థివదేహానికి నివాళులర్పించిన కృష్ణారావు



**కోరుట్ల నవంబర్ 09 ప్రజాజ్యోతి**

మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క శుక్రవారం బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో ఉండే సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ మృతి చెందగా శనివారం ఆమె మృతదేహం బెంగళూరు నుండి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి విమానంలో తీసుకువచ్చారు అక్కడ నుండి తన స్వగ్రామమైన మెట్పల్లికి తరలించే క్రమంలో బేగంపేట విమానాశ్రయంలో కొమిరెడ్డి జ్యోతక్క కుమారుడు కొమిరెడ్డి కరంచంద్ పరామర్శించి అనంతరం కొమిరెడ్డి జ్యోతక్క పార్థీవా దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నవాబుపేట్ గ్రామ కార్యదర్శిని పరామర్శించిన అధికారులు, నాయకులు



**చిగురుమామిడి నవంబర్ 09(ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామ కార్యదర్శి బడుగు సంపత్ కుమారుడు అనారోగ్యంతో మృతి చెందగా చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్,ఎంపీవో రాజశేఖర్ రెడ్డి,సూపరిండెంట్ ఖాజా మొయినుద్దీన్,మండల నాయకులు బోయిని బాబు,బోయిని ప్రశాంత్ లు కార్యదర్శి స్వగ్రామమైన అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లికి వెళ్లి ఆయనను పరామర్శించి.మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచి నీరు అందించాలి

**– మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్**

**కోరుట్ల నవంబర్ 09 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణంలో గత నాలుగు రోజుల నుండి భగీరథ నీరు సరఫరా లేక పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే మంచి నీరు అందించాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ కోరారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ నుండి కూడా ఎటువంటి సహాయ సహకారాలు లేక ప్రజలు మంచి నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. లక్షకు పైగా జనాభా ఉన్న కోరుట్ల పట్టణంలో నీరు లేని టైంలో మున్సిపాలిటీ నుండి ట్యాంకర్లతో అందించడం కష్టంగా మారిందన్నారు. కోరుట్ల మున్సిపాలిటీలో ఒక్క ట్యాంకర్ ఉండడం శోచనీయమని స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, అధికారులు చొరవ చూపి ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచి నీరు అందించాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి విఫలమయ్యారని, ఇప్పటికీ వార్డులలో ఎటువంటి నిధులు కేటాయించకుండా వారి స్వార్థ ప్రయోజనాల కొరకే నిధులు కేటాయించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడైతే అవసరముంటదో అక్కడ పనులకు నిధులు పెట్టకుండా వారికి సంబంధించిన వారి కోసం కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని, కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టకాలం తప్ప ఏలాంటి ప్రయోజనం లేదని అన్నారు.

# 42 ఏళ్లుగా మాకు అన్యాయం

**మోసం చేస్తున్న మా ఊరి దొర**

**పట్టించుకోని అధికారులు**

**నష్ట పరిహారం చెల్లించండి**

**ఎన్టీపీసీ మొగులపహాడ్ భూ నిర్వాసితులు**




**గోదావరిఖని, నవంబర్ 8 (ప్రజాజ్యోతి )**

42 ఏళ్లుగా తమకు అన్యాయం జరుగుతుందని ఎన్టీపీసీ మొగులపహాడ్ భూ నిర్వాసితులు చిలుక శ్రీనివాస్,ముక్కెర మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.1975 సీలింగ్ చట్టం ద్వారా మొగుల్ పహాడ్ గ్రామ సర్వేనెంబర్ 1 నుంచి 59 వరకు ఉన్న 1200 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన దాదాపు 75 మంది రైతులకు అప్పటి సీలింగ్ చట్టం ద్వారా సక్రమించగా 42 ఏళ్లుగా పంటసాగు చేసుకుంటున్నామన్నారు.1978 నుంచి ఆన్లైన్, పహాణీలలో తమ పేర్లు, పాస్ బుక్ లు 2018 వరకు ఉన్నాయని, 1982లో ఎన్టీపీసీ యాష్‌పాండ్ కోసం సంస్థ 600 ఎకరాలను తమ భూములను తీసుకుందని,ఈ క్రమంలో తమ ఊరి దోరరాజేశ్వర్రావు తమకు నష్టపరిహారం రాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.సీలింగ్ చట్టం ద్వారా మొగుల్ పహాడ్ గ్రామానికి రాజావెంకట మురళి మనోహర్రావు నుంచి సక్రమించిన భూములను గ్రామానికి చెందినదళిత, బహుజన నిరుపేదలమైన తాము భూమికబ్జాతో పంటసాగు చేసుకుంటూ రెవెన్యూకు రశీదు రుసుం చెల్లించుకుంటూ లకు యాజమానులుగా ఉన్న క్రమంలో 1982లో ఎన్టీపీసీ యాష్‌పాండ్ నిర్మాణానికి మొగుల్పహాడ్ గ్రామ భూములను తీసుకుందని తెలిపారు.ఇండ్లకు మాత్రమే పునరావాసం కల్పించిన ఎన్టీపీసీ భూములకు సంబంధించిన పరిహారం చెల్లించేందుకు సర్వేచేసినప్పటికి,రాజావెంకట మురళి మనోహార్రావు అన్న కొడుకు రాజేశ్వర్రావు భూముల పరిహారం ఇప్పిస్తానని నమ్మపలికి తమవద్దనుంచి ఒరిజినల్ పంట పాస్ బుక్ లను తీసుకున్నారని, అప్పట్లో కొందరి వద్ద డబ్బులు తీసుకోని వారికి దొంగతనంగా పట్టాలు చేయించడంతో ఆన్లైన్లో తమ రైతుల పేర్లు లేవన్నారు.ఎన్టీపీసీ పరిహారం రాకుండా భూములపై రాకుండా రాజేశ్వర్రావు తమకు కోర్టు నుంచి నోటీసులు జారీ చేయించడంతో నష్టపరిహారం ఆగిపోయిందన్నారు. ఎన్టీపీసీ నష్టపరిహారానికి నిజమైన లబ్ధిదారులం తామేనని చెప్పారు.తాజాగా ఇప్పుడు సీలింగ్ చట్టం ద్వారా తమకు సక్రమించిన 1200 ఎకరాల్లో 600 ఎకరాలు ఎన్టీపీసీ యాష్పాండు తీసుకోగా, మిగిలిన 600 ఎకరాల కోసం ఎన్టీపీసీ సంస్థ తెలంగాణ ప్రాజెక్టు స్టేజ్ 2 నిర్మాణం కోసం గత నెల సెప్టెంబర్ 5న భూసేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఈ భూముల్లో కూడ తాము పంటసాగులో ఉన్నప్పటికి మళ్లీ ఊరిదోర రాజేశ్వర్ రావు తమకు పరిహారం రాకుండా రెవెన్యూ విభాగంలో కొందరు అధికారులతో కుమ్మక్కై ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు ఆరోపించారు. మొగుల్పహాడ్ భూములపై జిల్లా కలెక్టర్ సమగ్ర సర్వే నిర్వహించి నిజమైన లబ్దిదారులను తేల్చిపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. విలేఖరుల ఈ సమావేశం లో మొగులహాడు ఎన్టీపీసీ భూ నిర్వాసితులు చల్ల మల్లారెడ్డి,రవీందర్,నామాల మల్లేశ్,నామాల రాజయ్య,శ్రీనివాస్,పోరండ్ల చిన్నయ్య,దువ్వాసి నారాయణ ఉన్నారు.

## అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో మాడ్యుల్ ఛాంపియన్ అవార్డు

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజాజ్యోతి )**




అబాకస్ వలన చాలా లాభాలు ఉన్నాయని, మేధస్సును పెంపొందించే గొప్ప ప్రక్రియగా పరిగణించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థి అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితంలో అబాకస్ కు చాలా ప్రత్యేకత ఉన్నదని,అబాకస్ ద్వారా గణితాన్ని చాలా సులభంగా నేర్చుకోవడమే కాకుండా దానిలో నైపుణ్యం పెంపొందించుకోవచ్చని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు ప్రాథమిక దశ నుండి అబాకస్ నేర్చుకొని దానిలో ప్రావీణ్యం పొంది గణితంలో నిష్ణాతులు కావాలని సూచించారు. దేశ విదేశాల్లో సైతం అబాకస్ కు చాలా డిమాండ్ ఉందని తెలిపారు. విద్యార్థులకు గణిత శాస్త్రాన్ని సులభతరం చేయడానికి పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వారిని అబాకస్లో గొప్పగా తీర్చిదిద్దుతున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో హైదరాబాదులోని ప్రముఖ అబాకస్ అకాడమీ వారు నిర్వహించినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బండారి. స్నితిక్, 6వ తరగతి అసమాన ప్రతిభతో మాడ్యుల్ ఛాంపియన్ గా గెలుపొందడం, అతి తక్కువ సమయంలో గొప్ప అవార్డు గెలుచుకున్న సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను అక్రమార్కుల నుండి కాపాడండి

**అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి పై చర్యలు**

**కాంగ్రెస్ నాయకులు**

**జమ్మికుంట, నవంబర్9,ప్రజాజ్యోతి:**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను కొంతమంది అక్రమార్కులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని వారు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ భూమి ఎక్కడ ఉంటే అక్కడ అధికారుల అండదండలతో భూములను ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని మండిపడ్డారు జమ్మికుంట పట్టణం నందు 15,27వార్డులలో సర్వే నంబర్ 629, 632 భూమి,26వ వార్డులో సర్వే నెంబర్ 647 , 8వ వార్డు లో సర్వే నెంబర్ 887 తురుకొనికుంట కబ్జా, 28వ వార్డు నందు అక్రమ షేడ్ నిర్మాణము, సర్వే నెంబర్ 652 ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని, నాయిని చెరువులో కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరరమేష్,పట్టణమహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక – శివకుమార్, పర్లపెల్లి నాగరాజు, మైస మహేందర్,సజ్జు తదితరులు పాల్గొన్నారు..

# ముత్తారం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఐ.జి సి.పి

**ఫిర్యాదులు వచ్చిన వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి..**

**పిర్యాదుదారులతో, సిటిజన్స్ తో హిళలలు, పిల్లల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి..**

**పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, (ఐజి)**

*ముత్తారం,నవంబర్,09 (ప్రజా జ్యోతి)*





ముత్తారం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్(ఐజి) కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ల విజిట్ లో భాగంగా ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ ల వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అని అన్నారు. మహిళలు,పిల్లలు,సీనియర్ సిటిజెన్ లతో మర్యాదగా మాట్లాడాలి అన్నారు.సిబ్బంది పని తీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో,ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి గ్రామ పంచాయతీ లు హమ్లెట్ గ్రామాలు,బౌగోలిక పరిస్థితులు,లా అండ్ ఆర్డర్ ఇష్యూస్,పొలిటికల్ సమస్యలు,గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ గోపతి నరేష్ ని అడిగి తెలుసుకున్నారు.సీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.2023 సంవత్సరం కు ముందు నమోదు కాబడి పెండింగ్ లో కేసులను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ట్రాఫిక్ సంబందించిన సమస్యలు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు ఉంటే గుర్తించి నివారణ చర్యలు చేపట్టి సమస్య పరిష్కారం చేయాలని,రోడ్డు ప్రమాద కేసులను కూడా పెండింగ్ లో ఉంచకూడదు అని సూచించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి స్పందించి,వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు ట్యాబ్ లో చెక్ చేశారు.బ్లూ క్లోట్స్,ప్యాట్రో కార్ సిబ్బంది ముఖ్య మైన పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి అని సూచించారు.బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేను సైతం లో భాగంగా ప్రజల,వ్యాపారస్థుల,ప్రజా ప్రతినిధులు అందరి సమన్వయం తో సిసి కెమెరాల ఏర్పాటు కు కృషి చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి రిష్కరించాలని,గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు,ఎస్ఐ నరేష్ కుమార్,ఏ.ఎస్ఐ వీరస్వామి, కానిస్టేబులు అశోక్ సంతోష్, హోంగార్డు గోపాల్,రాజు తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం






*జమ్మికుంట, నవంబర్9,ప్రజాజ్యోతి:*

గురుకుల రెసిడెన్షియల్,మైనార్టీ రెసిడెన్షియల్ ప్రభుత్వ గురుకుల హాస్టల్ లో చదువుకునే విద్యార్థులు పది నెలల నుండి కాంగ్రెస్ పరిపాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని బీఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ అన్నారు..జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోన గురుకుల రెసిడెన్షియల్, మైనార్టీ రెసిడెన్షియల్ లను బీఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల కు పెడుతున్న ఆహారం పరిశీలించారు..... ఈ సందర్భంగా బీఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ మాట్లాడుతూ పది నెలల కాంగ్రెస్ పరిపాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలు మైనార్టీ పాఠశాలలో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ రాష్ట్రంలో ప్రతి నిరుపేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడినకా కొన్ని సంవత్సరాలలో భారతదేశంలో ఏ రాష్ట్రం తీసుకొని నిర్ణయాన్ని గత ముఖ్యమంత్రి కేసీఆర్ మండలానికి ఒక గురుకుల పాఠశాలను నిర్మించి ఒక్కొక్క విద్యార్థికి లక్ష 25 వేల నుండి 1,50,000 వరకు సంవత్సరానికి వారి చదువుల రీత్యా ఖర్చు చేస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేస్తే 10 సంవత్సరాల అభివృద్ధిని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల వ్యవధిలోనే దాదాపు 36 మంది విద్యార్థుల చావులకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.. మెస్ చార్జీలు పెంచినమని పాలాభిషేకాలు చేపించుకునే వరకే పరిమితమైన తప్ప పూర్తిస్థాయిలో ఎక్కడ కూడా నాణ్యమైన పౌష్టికమైన ఆహారాన్ని అందించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రతి రోజు ఏదో ఓ పేపర్ లో రాష్ట్రంలో ఏదో ప్రాంతం నుండి విద్యార్థుల కన్నీటి ఘాతులను చూడవలసిన పరిస్థితి అని, వెంటిలేటర్ సహాయంతో నిమ్స్ లాంటి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అటువంటి విద్యార్థులను చూస్తుంటే కన్నీరు ఆగడం లేదని అన్నారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో మైనార్టీ పాఠశాలలపై ప్రత్యేకమైన చర్యలు చేపట్టి పౌష్టికమైన ఆహారం అన్ని రకాల సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు..లేని యెడల పెద్ద ఎత్తున బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వి నాయకులు జావాజీ అనిల్, వోల్లాల శ్రీకాంత్, చింతల కౌశిక్, గురుకుంట్ల ప్రవీణ్, అజయ్ పాల్గొన్నారు..

# కార్మిక క్షేత్రంలో నరేందర్ రెడ్డి కి ట్రస్మా మద్దతు

**ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్థా**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి**

**మంచిర్యాల జిల్లా కేంద్రం లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**







*కరీంనగర్ బ్యూరో,నవంబర్ 9, (ప్రజాజ్యోతి)*

కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్మిక క్షేత్రమైన మంచిర్యాలో ట్రస్మా బాధ్యులు తనకు సంపూర్ణ మద్దతు తెలుపడం ఆనందంగా ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం నస్పూర్ శ్రీరాంపూర్ లతో పాటు సింగరేణి కార్మికులతో పాటు మంచిర్యాల పట్టణంలో పలు విద్యాసంస్థలలో టీచర్లను పట్టబద్ధులను కలిసి తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కోరారు. అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని 3 లక్షల 36 వేల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారని 40 రోజుల తక్కువ సమయంలో ఓటరు నమోదు ప్రక్రియలో తమ సిబ్బంది అహర్నిశలు కృషి చేసారని వారికి అభినందనలు తెలిపారు.గతంలో కంటే ఎక్కువ శాతం నమోదు అయ్యేవిధంగా పట్టభద్రులకు అవగాహన కల్పించిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 76,000 జగిత్యాలలో 36,000 సిద్దిపేటలో 34,000 మంచిర్యాలలో 28,567 పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారని వెల్లడించారు. పట్టబద్రులు చింతించాల్సిన అవసరం లేదని నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 లోపు ఎలక్షన్ కమిషన్ మళ్ళీ అవకాశం ఇస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి పట్టభద్రుడు వినియోగించుకోవాలని కోరారు.గత నెలరోజుల నాలుగు ఉమ్మడి జిల్లాల పర్యటనలో ఎన్నో సమస్యలు తన దృష్టికి వచ్చాయని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తానని రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగాన్ని బలోపేతం చేస్తానని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక డిఏను విడుదల చేసిన మిగిలిన మూడు డిఏలు ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. 010 పద్దు ద్వారా ఉద్యోగులకు వేతనాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలలో పని చేస్తున్న హెల్త్ కార్డుల మంజూరి తో పాటు కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానని అన్నారు మంచిర్యాల ప్రాంతంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు 60 శాతం స్థానిక యువతకు కృషి చేస్తానని అన్నారు.

## తప్పిపోయిన బాలికను గంట వ్యవధిలోనే కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు


### పోలీసులను అభినందించిన పట్టణవాసులు



**జమ్మికుంట, నవంబర్9,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 8సంవత్సరాల బాలిక తప్పిపోయిందని పోలీసులకు డయల్ 100కి ఫోన్ కాల్ రాగ తప్పిపోయిన బాలికను 20 నిమిషాల వ్యవధిలోనే పట్టుకొని తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు..వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన తాండ్రాజుల రాజు –స్వప్నల కూతురు సంజన 8 సంవత్సరాలు జమ్మికుంట లోని కృష్ణకాలనికి చెందిన తాత సమ్మయ్య ఇంటికి రాగా మనవరాలు సంజనను కొండూరు కాంప్లెక్స్ లోని పార్క్ కి సాయంత్రం ఐదున్నర గంటలకు తీసుకుని రాగ సంజన అడుకొని పార్కు నుండి బయటకు వచ్చిందని అట్టి సమయంలో తాత బయట వేరే వాళ్ళతో మాట్లాడుచుండగా బాలిక కనపడక పోయేసరికి పాప తల్లి స్వప్న కి తండ్రి సమ్మయ్య ఫోన్ చేసి పాపా కనపడడం లేదని తెలపడంతో తల్లి డయల్ 100 కు ఫోన్ చేసినదని పాపకు సంబంధించిన గుర్తులు డ్రెస్ కలర్ లాంటి విషయాలను తెలపడంతో జమ్మికుంట పోలీసులు 20 నిమిషాల లోనే పాపను వెతికి తల్లిదండ్రులకు అప్పగించినారని తెలిపారు.. చాకచక్యంగా తప్పిపోయిన పాప ను20 నిమిషాల్లోనే పట్టుకొని కుటుంబ సభ్యులకు అందజేసిన పోలీసులను పట్టణ ప్రజలు అభినందించారు..

## పురుగుల మందు తాగి వృద్ధుని ఆత్మహత్య



**చొప్పదండి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన నీలం లచ్చయ్య(68) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జి. అనూష తెలిపారు. జీవితంపై విరక్తితో శుక్రవారం పురుగుల మందు సేవించగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుని భార్య పది సంవత్సరాల క్రితమే చనిపోయిందని, కుమారులకు, కూతుళ్లకు వివాహాలు అయ్యాయని వివరించారు. మూడు నెలల నుంచి తాగుడుకు బానిసగా మారి ఒంటరిగా ఉంటున్నానని ఎప్పుడు బాధపడుతుండేవాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు నీలం శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

# పీసీసీ అధ్యక్షుడు ఫోటో లేకుండా వెలసిన ఫ్లెక్సీలు



**సిరిసిల్ల: నవంబర్ 9 (ప్రజా జ్యోతి )**


తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఫోటో లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాత్రికి రాత్రే ఫ్లెక్సీ లు వెలిచాయి..వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర నాయకున్ని అని చెప్పుకునే చక్రధర్ రెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఫోటో లేకుండా ఏర్పాటు చేయడం పై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు..ఇదే విషయమై స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించగా తను రాష్ట్ర నాయకులు అని స్థానిక నాయకులకు చెప్పాల్సిన అవసరం లేదని నా డబ్బులతో నేను ఫ్లెక్సీలు కొట్టించుకున్నానని మీకు సమాధానం చెప్పాల్సిన పనిలేదని సీనియర్ నాయకులతో వాగ్వివాదం చేసినట్లు పట్టణంలో జోరుగా చర్చ నడుస్తోంది..గత స్థానిక ఫ్యాక్స్ ఎన్నికల్లో పోటీ చేస్తే తన సొంత మండలంలో డైరెక్టర్ గా కూడా గెలువని వ్యక్తి రాష్ట్ర నాయకున్ని అని చెప్పుకుంటూ సమాజంలో చలామణి అవుతున్నాడు..గత ఐదు సంవత్సరాల నుండి బిఆర్ఎస్, బిజెపి లో పనిచేసి గత సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. కాంగ్రెస్ పార్టీ అధికారం లో లేకున్నా పది సంవత్సరాలుగా జెండా మోసిన నాయకుల పై దురుసుగా ప్రవర్తిస్తూ ఎవరు అడిగినా నేనే రాజు నేనే మంత్రి అనే లెవల్లో ప్రవర్తిస్తున్నాడని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు.. ఇలాంటి క్రమశిక్షణ లేని నాయకులకు భవిష్యత్తులో పదవులు ఇచ్చినట్లయితే పార్టీ మొత్తం భ్రష్టు పడుతుందని చర్చించుకుంటున్నారు.

# వాహనదారుడుపై దాడి చేసిన రోడ్డు కాంట్రాక్టర్..



**★ హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మార్క రాజు గౌడ్...**

**చిగురుమామిడి నవంబర్ 09(ప్రజాజ్యోతి ):**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మార్క రాజు గౌడ్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శివారులోని ఆరెపల్లి రోడ్ లో రోడ్డు నిర్మాణ పనుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని రోడ్డు వర్కర్లకు సూచిస్తే ఆ వర్కర్లు,స్థానిక వ్యక్తులు కలిసి తనపై దాడికి పాల్పడ్డారని వాహరదారుడు మార్క రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు. కుటుంబంతో కలిసి కారులో ఆరెపల్లి రోడ్డు నుండి హుస్నాబాద్ కు వస్తుండగా రోడ్ కన్స్ట్రక్షన్ చేస్తున్నారని,పక్క నుంచి కారు తీసుకెళ్లాలంటే కనీసం టర్నింగ్ పాయింట్ పెట్టి వేరే తాత్కాలిక రోడ్డు అయినా ఏర్పాటు చేయలేదన్నారు.ఈ విషయమై రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ను వర్కర్లను అడిగితే తనపై తన భార్యపై దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని, స్థానికంగా ఉన్న మరో వ్యక్తి కూడా తనపై దుర్భాషలాడుతూ నిందించారని వాపోయారు.దాడి జరిగిన విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.రోడ్డు నిర్మాణ పనుల్లో కనీస జాగ్రత్తల చర్యలు పాటించాలని,వెళ్తూ వస్తున్న వాహనాదారులకు జాగ్రత్తలు తెలుపుతూ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పరిచర్యలు తీసుకోవాలని అధికారులను,పోలీసులను వారు కోరారు.